ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.27.08.2025 సమయం.13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రవ్యాప్తంగా ఈ రోజు వినాయక చవితి వేడుకలు ఘనమంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.
2. హైదరాబాద్ లోని ఖైరతాబాద్ భారీ వినాయకునికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తొలిపూజ చేసి ఉత్సవాలను ప్రారంభించారు.
3. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.
4. రాష్ట్రవ్యాప్తంగా మరో రెండు రోజులు ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

----------------

**PREZ-PM CHATURTHI GANESH**

ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా వినాయకచవితి పండుగను జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు ఈ పండుగను ఎంతో భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంతో జరుపుకుంటారని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. గణేశుడు జ్ఞానానికి ప్రతీక అని, విఘ్నాలను తొలగించమని ప్రజలు ఆయన ఆశీస్సులు కోరుకుంటారని అన్నారు. భక్తి, విశ్వాసంతో నిండిన ఈ పవిత్ర సందర్భం అందరికీ శుభం చేకూర్చాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆకాంక్షించారు.

డెస్క్

--------------------------------

**Governor – Khairatabad Ganesh**

రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, హైదరాబాద్ లోని ఖైరతాబాద్ గణేషుడికి తొలిపూజ చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, శాసనసభ్యుడు దానం నాగేందర్, కాంగ్రెస్ నేతలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్నప్పటికీ ఖైరతాబాద్ భారీ వినాయకుడిని దర్శించుకునేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివస్తున్నారు. ఈ ఏడాది స్వామివారు శ్రీవిశ్వశాంతి మహా గణపతిగా దర్శనమిస్తున్నారు. 69 అడుగుల ఎత్తు, 28 అడుగుల వెడల్పుతో విగ్రహాన్ని తీర్చిదిద్దారు. వినాయకుడికి కుడివైపు శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు, ఎడమ వైపున ఖైరతాబాద్ గ్రామదేవత గజ్జలమ్మ ఉన్నారు.

**డెస్క్**

------------------------

**HEAVY RAINS – CM**

తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పాత ఇళ్లలో ఉండేవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. వినాయక మండపాల సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లతో భక్తులకు ప్రమాదం జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్‌లో హైడ్రా, జీహెచ్ఎంసీ, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక, పోలీసు సిబ్బంది సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని చెప్పారు. నదులు, వాగులపై నీటిప్రవాహం ఉంటే అటు వైపు రాకపోకలు నిషేధించాలని ఆదేశించారు. అంటువ్యాధులు ప్రబలకుండా నగర, పురపాలక, గ్రామ పంచాయతీ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

**డెస్క్**

------------------------

**NIZAM SAGAR**

గత రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువ ప్రాంతాల నుంచి నిజాంసాగర్ ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండడంతో ఈ ఉదయం ప్రాజెక్టు 11 వరద గేట్లు ఎత్తి దిగువకు 1,08,261 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు

ప్రాజెక్టులోకి 82,306 క్యూసెక్కుల నీరు చేరుతుందని నీటిపారుదల శాఖ అధికారి సాకేత్ అన్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 1405.00 అడుగులు కాగా ప్రస్తుతం 1404.96 అడుగుల నీరు నిల్వ ఉందని అన్నారు.

**పీటీసీ - కామారెడ్డి**

-------------------

**JAGITYALA**

రైతులకు సరిపడ యూరియా అందించడం కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. నిన్న రాత్రి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. జగిత్యాల జిల్లా వ్యాప్తంగా 97 పంపిణీ కేంద్రాల ద్వారా యూరియా సరఫరా అవుతోందని తెలిపారు. గత సంవత్సరం 2024 ఆగస్టు నెల వరకు 27వేల 479 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేయగా ఈ సంవత్సరంలో నిన్నటి వరకు 25 వేల 502 మెట్రిక్ టన్నుల యూరియా కేంద్రం నుండి వచ్చిందన్నారు. మరో 1200 మెట్రిక్ టన్నులు రెండు రోజుల్లో జిల్లాకు చేరుతుందని తెలిపారు.

**పీటీసీ -జగిత్యాల**

-------------------

**SANGAREDDY**

సంగారెడ్డి జిల్లాలో యూరియా కొరత లేదని జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్ తెలిపారు. జిల్లాలో వ్యవసాయ అవసరాలకు 800 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ ఉందన్నారు. రైతులు ఎరువుల కొరత గురించి ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని శివప్రసాద్ తెలిపారు. ఆధార్ కార్డు ఆధారంగా విక్రయ విధానం అమలులో ఉన్నదని, అన్ని విక్రయ కేంద్రాలు ఇ ఓపి మిషన్ల ద్వారా విక్రయిస్తున్నట్లు చెప్పారు.

**పీటీసీ - సంగారెడ్డి**

---------------------------

**MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈ నెల 31న ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో

ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 125వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్వర్క్, AIR న్యూస్ వెబ్సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది.

**NSD**

**------------------------**

**CABINET**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఎల్లుండి జరుగుతుంది. హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఆరోజు మధ్యాహ్నం మంత్రి మండలి సమావేశం జరుగుతుందని అధికారులు తెలియజేశారు.

**డెస్క్**

**-------------------**

**HIGHCOURT- SADABAINAMA**

రాష్ట్రంలో సాదా బైనామాల క్రమబద్ధీకరణకు 2020 అక్టోబరులో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీవో 112 అమలును నిలిపివేస్తూ.. 2020 నవంబరులో జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు ఎత్తివేసింది. ఆర్వోఆర్ చట్టం- 1971 రద్దయి.. కొత్తగా భూభారతి చట్టం అమల్లోకి వచ్చినందున.. పాత చట్టంపై దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని విచారించడం వ్యర్థప్రయత్నమని పేర్కొంది. జీవో 112ను సవాలు చేస్తూ నిర్మల్ జిల్లాకు చెందిన షిండే దేవిదాస్ ఈ వ్యాజ్యం దాఖలు చేశారు.

**డెస్క్**

**-----------------------**

**TELANGANA - ASSEMBLY SESSION**

తెలంగాణ రాష్ట్ర శాసనసభ వర్షాకాల సమావేశాలు ఈ నెల 30న ప్రారంభం కానున్నాయి. గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆమోదం మేరకు శాసనసభ కార్యదర్శి వి.నరసింహాచార్యులు నోటిఫికేషన్ జారీ చేశారు. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై జస్టిస్ పిసి ఘోష్ కమిషన్

నివేదికను రాష్ట్ర ప్రభుత్వం ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టనుంది. ఎజెండా ఇంకా ఖరారు కానప్పటికీ, ఎరువుల లభ్యత వంటి అనేక ప్రజా సమస్యలు చర్చకు వచ్చే అవకాశం ఉంది.

**NSD**

---------------------------

**TELANGANA- SOLDIERS**

తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్.. మారుమూల ప్రాంతాల్లో పనిచేస్తున్న సైనికులు, మాజీ సైనికులు, వారి కుటుంబాల కోసం ప్రత్యేకంగా ఎనిమిది న్యాయ సహాయ క్లినిక్‌లను వర్చువల్‌గా ప్రారంభించారు. సైనిక్ వెల్ఫేర్, న్యాయ సేవల అధికారులను ఉద్దేశించి ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ సైనికులు, వారి కుటుంబాలు, మాజీ సైనికులకు వివిధ రంగాలలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి న్యాయ సేవల అధికారులు కృషి చేస్తారని హామీ ఇచ్చారు.

**NSD**

-----------------------------------

**WEATHER**

రానున్న రెండు రోజులు రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, ములుగు, వరంగల్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు బలహీనంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. హైదరాబాద్‌లో గత రాత్రి మోస్తారు వర్షం కురుస్తోంది.

**డెస్క్**

----------------------------

**ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు రైతులకు చాలా ఉపయోగకరంగా ఉన్నాయని రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన రైతు మల్లారెడ్డి చెప్పారు.

**------ బైట్ రైతు మల్లారెడ్డి --------**

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

------------------------

**MBNR – MP DK Aruna**

రాజకీయాలకు అతీతంగా పాలమూరు అభివృద్ధికి ప్రజాప్రతినిధులంతా కృషి చేయాలని పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ కోరారు. మహబూబ్ నగర్ లోని అంబా భవాని ఆలయ ప్రాంగణంలో పది లక్షల ఎంపీ నిధులతో చేపట్టనున్న మల్టీ పర్పస్ సామాజిక భవన నిర్మాణానికి స్థానిక శాసనసభ్యుడు శ్రీనివాస్ రెడ్డితో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ...

**సౌండ్ Byte..MP DK ARUNA**

**పీటీసీ – మహబూబ్ నగర్**

---------------------

**రాజన్న సిరిసిల్ల జిల్లా**

వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం కోసం ఆగమ శాస్త్రం ప్రకారం అభివృద్ధి ప్రణాళిక తయారు చేశామని దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్ తెలిపారు.

**సౌండ్ బైట్..**

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

---------------------